# బీఆర్‌ఎస్ గెలుపుతో నల్లగొండ మరింత అభివృద్ధి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి
- నల్లగొండలో ఎన్నికల ప్రచారం

నీలగిరి, నవంబర్ 8 : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గెలుపుతోనే నల్లగొండ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సతీమణి రమాదేవి అన్నారు. నల్లగొండ 33, 34 వార్డుల్లో బుధవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఆలోచించి మరోసారి అవకాశం ఇవ్వాలని అమె కోరారు. ఆమె వెంట ఐసీడీఎస్ ఆర్‌ఓ మాలె శరణ్యారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సతీమణి లిఖితాసైదిరెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గున్‌రెడ్డి రాధికాయుగేందర్‌రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, డోర్నాల నాగార్జున్‌రెడ్డి, , దోన్నాల సుభాషిణి, నర్సమ్మ, శ్రీలతారెడ్డి, లక్ష్మమ్మ, నీరజ, రాధిక, రావుల రేణుక పజ్జూరి మాధ వి, మెండు శ్రీవాణి పాల్గొన్నారు.



నల్లగొండ : వీటీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కంచర్ల రమాదేవి



కనగల్ : జంగమయ్యగూడెంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ సతీశ్

### కనగల్‌లో..

నల్లగొండ సిటీ : బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డికి మద్దతుగా కనగల్ మండలం జంగమయ్యగూడెలో సర్పంచ్ కన్నెబోయిన సతీశ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.

# కంచర్ల భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- విలువలు లేని కోమటిరెడ్డి మా కొద్దు
- గల్ఫ్ ఎన్‌ఆర్‌ఐ కో ఆర్డినేటర్ ఇజాయుద్దీన్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహ్మద్ ఇజాయుద్దీన్

నీలగిరి, నవంబర్ 8 : రాష్ట్ర అభివృద్ధిలో నల్లగొండకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిన కంచర్ల భూపాల్‌రెడ్డిని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని గల్ఫ్ ఎన్‌ఆర్‌ఐ కోఆర్డినేటర్ మహ్మద్ ఇజాయుద్దీన్, కాంగ్రెస్ అసమ్మతి నేత రిజ్వాన్ అన్నారు. నల్లగొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంచర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 20 ఏండ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన కోమటిరెడ్డి నల్లగొండకు చేసింది శూన్యమన్నారు. భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతనే ఐటీ హబ్, మెడికల్ కళాశాల ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నల్లగొండకు ప్రత్యేక స్థానాన్ని తేచ్చారన్నారు. గతేడాది గల్ఫ్‌లో యువకుడు విద్యుదాఘాతంతో చనిపోతే శవాన్ని తీసుకవచ్చేందుకు ఎన్నో తంటాలు పడ్డామని, ఎంపీగా ఉన్న ఉత్తమ్, కోమటిరెడ్డి ఏమి చేయలేక పోయారన్నారు. కానీ భూపాల్‌రెడ్డికి ఫోన్ చేసిన వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మృతదేహాన్ని ఇక్కడికి తీసుకొచ్చేందుకు సాయం చేశాడన్నారు. విలువలు లేని కాంగ్రెస్‌లో ఉండలేక ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. సమావేశంలో మహ్మద్ సమీరుద్దీన్, సలీమ, ఎండీ ఇమ్రాన్, మహ్మద్ గౌస్ పాషా, మీర్ అత్తిల్, ఎస్కే గౌస్, జమీల్ ఉన్నారు.

## ఐదో రోజు..47 నామినేషన్లు

నీలగిరి, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల గడువు దగ్గర పడుతుండడంతో నామినేషన్ల సంఖ్య పెరుగుతున్నది. జిల్లా వ్యాప్తంగా 6 నియోజక వర్గాల నుంచి 47 మంది అభ్యర్థులు బుధవారం నామినేషన్ వేశారు. మునుగోడులో బీఆర్‌ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేయగా నకిరేకల్‌లో సీపీఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు, నల్లగొండలో సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దేవరకొండలో కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలూ నాయక్ నామినేషన్లు వేశారు.

ఈ నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా తొలి రోజు 11 మంది, రెండో రోజు 20, మూడో రోజు 11 మంది వేయగా 4వ రోజు 22 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఐదవ రోజైన సోమవారం పెద్ద ఎత్తున 47 నూతన నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటివరకు నామినేషన్లు మొత్తం 111కు చేరుకున్నాయి.

## 'పశువులకు సకాలంలో టీకాలు వేయించాలి '

కట్టంగూర్, నవంబర్ 8 : పశుసంవర్ధకశాఖ ద్వారా అం దించే టీకాలను రైతులు పశువులకు వేయించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యహణాధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండలంలోని ఎరసానిగూడెంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి కృత్రిమ గర్భధారణ ద్వా రా పుట్టిన లేగ దూడెలను పరిశీలించి గోపాలమిత్ర పనితీరు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూడ పుట్టిన 15 రోజుల వ్యవధిలో నట్టల నివారణ మందు తాగించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సిరిగిరెడ్డి వినోదాశేఖర్‌రెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ యాపాల శ్రీనివాస్‌రెడ్డి, రైతులుపాల్గొన్నారు.

## నీలగిరి కళాశాలలో వైద్య శిబిరం

రామగిరి, నవంబర్ 8: నల్లగొండ అబిస్ట్రిక్స్ అండ్ గైనకాలజీ సొసైటీ (ఎన్‌ఏఎల్‌ఓజీఓ) ఆధ్వర్యంలో నల్లగొండలోని నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశా లలో బుధవారం విద్యార్థినులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 300 మంది విద్యార్థులకు పరీక్షలు రక్త పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినులకు ముందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు మంజుల, వసంతకుమారి, రాజేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి

రామగిరి, నవంబర్ 8: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.దీప్తి అన్నారు. నల్లగొండ కోర్టులోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలకు ఉచిత న్యాయం అందించడమే న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమని అన్నా రు. గురువారం సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని జైళ్లలోని ఖైదీలకు అవసరమైన న్యాయ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు కక్షిదారుల సమ్మతి మేరకు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరి స్తామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిమ్మల భీమార్జున్‌రెడ్డి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దీప్తి

# సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి



నల్లగొండ 46వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కంచర్ల కృష్ణారెడ్డి

నీలగిరి, నవంబర్ 8: పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 43,45,46 వార్డు నుంచి కాంగ్రెస్ శ్రేణులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ అభివృద్ధిని, కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఆకర్షితులై వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాడ్గులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు మాడుగుల రామకృష్ణ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, కందిమల్ల నాగలక్ష్మీరెడ్డి, దర్శనం రామ్మూర్తి, బొల్లేపల్లి ప్రసాద్, కొండూరు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యుడు దర్శనం వెంకటయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, నల్లగొండ 43,45 వార్డుల నుంచి కమల్‌నాయుడు, నరేశ్, విశాల్, ప్రమోద్, నర్సింహ, పద్మ, నవ్య, దివ్య, సత్తయ్య, యాదగిరి ఆధ్వర్యంలో 150 మంది, 46వ వార్డుకు చెందిన మున్నా ఆధ్వర్యంలో సుమారు 300 మంది కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గంట బాలయ్య, గంట వెంకన్న, గంట శ్రీరాములు, గంట పర్వతాలు, గంట నాగరాజు, తగుళ్ల కోటయ్య, మద్రి వెంకన్న, గంట నాగయ్య, సింగయ్య బీఆర్ ఎస్‌లో చేరారు. వారికి కృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మాడ్గులపల్లి మాజీ ఎంపీటీసీ కందిమల్ల నరేందర్‌రెడ్డి, వెన్న శ్రావణ్‌రెడ్డి, మాడ్గులపల్లి బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దర్శనం రాంబాబు, అప్పల మధు, దర్శనం సైదులు, జూకూరి సల్మాన్, శంకర్, అల్గుబెల్లి మాధవరెడ్డి, నేలపట్ల లక్ష్మయ్య, తగుళ్ల శ్రీను, సుంకరబోయిన జాన య్య, గంట లింగయ్య, సైదులు పాల్గొన్నారు

# నేడు బీఆర్‌ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : ఓ వైపు ఎన్నికల ప్రచారం.. మరోవైపు పార్టీలో చేరికలపై దృష్టి సారించిన బీఆర్‌ఎస్ అభ్యర్థులు నామినేషన్ల దాఖలుపై దృష్టి సారించారు. గురువారం శుభ దినం కావడంతోపాటు అధినేత కేసీఆర్ కూడా నేడు నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా పరిధిలోని అభ్యర్థులంతా తమ నామినేషన్లు వేసేందుకు సిద్ధమయ్యారు. నేడు ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్యలో నామినేషన్ వేసేలా ఏర్పాట్లు చేసుకున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులతో పాటు ఆయా నియోజకవర్గాల్లోని కీలక నేతలంతా నామినేషన్ కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలి రానుండడంతో ఎస్వీ డిగ్రీ కళాశాల ఏరియా నుంచి పాదయాత్రగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులనుద్దేశించి మంత్రి ప్రసంగించనున్నారు. తుంగతుర్తిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అర్వపల్లిలోని యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్‌కు ఏర్పాట్లు చేశారు. ఎటువంటి హంగామా లేకుండా పార్టీ ముఖ్య నేతలతోనే నామినేషన్ వేయనున్నారు. హుజూర్‌నగర్ గణపతి ఆలయంలో పూజల అనంతరం భారీ ర్యాలీతో నామినేషన్‌కు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సిద్ధమయ్యారు. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి భాగస్వాములు కానున్నట్లు తెలిపారు. కోదాడలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బుధవారం భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. దీంతో కోదాడలో బీఆర్‌ఎస్ శ్రేణుల సందడి నెలకొంది. మిర్యాలగూడలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం నామినేషన్ వేయనున్నారు. ఎన్‌ఎస్‌పీ క్యాంపు గ్రౌండ్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ర్యాలీగా ఆర్వో కార్యాలయం వరకు వెళ్లనున్నారు. నామినేషన్ అనంతరం పార్టీ శ్రేణులనుద్దేశించి ప్రసంగించనున్నారు. దేవరకొండలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఇప్పటికే సాదాసీదాగా రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నేడు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీతో మరో సెట్ నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. మునుగోడులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ దాఖలుకు ఏర్పాట్లు చేసుకున్నారు. స్వచ్ఛందంగా తరలివచ్చే పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి అంగడిపేట నుంచి భారీ ర్యాలీగా తరలివెళ్లి చండూరు తాసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నారు. భువనగిరిలో పైళ్ల శేఖర్‌రెడ్డి కూడా నేడు నామినేషన్ వేయనున్నారు. సాయిబాబా ఆలయంలో పూజల అనంతరం భారీ ర్యాలీతో ఆర్వో కార్యాలయానికి చేరుకుంటారు.

### సీఎం సభలున్న చోట సాదాసీదాగా..

నల్లగొండ జిల్లాలో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బహిరంగ సభలు ఉన్న నియోజకవర్గాల్లో సాదాసీదాగా నామినేషన్ల దాఖలుకు అభ్యర్థులు సన్నద్ధమయ్యారు. నల్లగొండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య నేతలతో కలిసి నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 20న అధినేత కేసీఆర్ బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం సాదాసీదాగా నామినేషన్ వేయనున్నారు. నకిరేకల్‌లో ఈ నెల 20న కేసీఆర్ మీటింగ్ ఉండడంతో ఇక్కడ కూడా చిరుమర్తి లింగయ్య ఎటువంటి హడావుడి లేకుండా ముఖ్య నేతలతో కలిసి నామినేషన్ వేయాలని నిర్ణయించారు. నాగార్జునసాగర్‌లో ఈ నెల 14న అధినేత కేసీఆర్ బహిరంగ సభ ఉండగా.. నోముల భగత్‌కుమార్ సింపుల్‌గా నామినేషన్ వేయనున్నారు. పార్టీ ముఖ్యులతో కలిసి నిడమనూరు ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆలేరులో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శుక్రవారం అధికారికంగా హంగామా లేకుండా ముఖ్య నేతలతో కలిసి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే రెండు సెట్ల నామినేషన్లను సునీత తరఫున పార్టీ నేతలు దాఖలు చేశారు.

### నేడు, రేపు కోలాహలం

నామినేషన్ల దాఖలుకు ఇవ్వాళ, రేపు మాత్రమే గడువు ఉంది. ఈ రెండ్రోజులు ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్రులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో భారీ సందడి నెలకొననుంది. కాంగ్రెస్‌కు సంబంధించి నల్లగొండలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవరకొండలో నేనావత్ బాలూనాయక్, భువనగిరిలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాత్రమే ఇప్పటివరకు నామినేషన్లు దాఖలు చేశారు. మిగతా వారంతా ఇవ్వాళ, రేపు వేసేందుకు ప్లాన్ చేసుకున్నారు.